ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

● ఎమ్మెల్యే పి. సబితారెడ్డి

బడంగ్‌పేట, సెప్టెంబర్ 6 : పదలో ఉన్న వారికి అపన్నహస్తం అందిస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను ఆమె లబ్ధి దారుకుల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న వారందరికీ వచ్చే విధంగా చొరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కష్టాలలో ఉన్న ప్రజలను ఆదుకోవడమే కర్తవ్యమని అన్నారు. డబ్బులు లేక వైద్యం చేయించుకోలేని వారు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. కష్ట కాలంలో ఉన్న వారికి చేయూత నివ్వాలన్న ఉద్దేశంతోనే సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం

వినాయక విగ్రహాలను అందజేస్తున్న బీఆర్ఎస్ ఐఎస్ సదన్ డివిజన్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్‌రెడ్డి

సైదాబాద్, సెప్టెంబర్ 6 : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఐఎస్ సదన్ డివిజన్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సంతోష్‌నగర్ చౌరస్తాలోని స్వీకార్ హోటల్ వద్ద ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణ కోసం తమ ఇంట్లో మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల శివ కుమార్, కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ కాలనీవాసులకు మట్టి వినాయకులను అందజేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి తదితరులు

వినాయక విగ్రహాల పంపిణీ..

వినాయక చవితి పుస్కరించుకుని భక్తులందరికీ జీహెచ్ఎంసీ ఉచితంగా పంపిణీ చేసిన మట్టి వినాయక విగ్రహాలను సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్బీహెచ్ బి-కాలనీలోని శ్రీ కోడండ రామాలయం ఆవరణలో కాలనీ వాసులకు స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాలనీవాసులందరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బీహెచ్ బ్యాంక్ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు రావి కంటి శ్రీనివాస్, కృష్ణమురళి తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సుబ్రహ్మణ్యంనగర్ కాలనీలోని వార్డు ఆఫీస్‌లో స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత, జీహెచ్ ఎంసీ సంతోష్‌నగర్ సర్కిల్ డీసీ శైలజ హాజరై కాలనీవాసులకు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్‌రెడ్డి, జీహెచ్ ఎంసీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యనగర్‌కాలనీలో స్థానికులకు మట్టి వినాయకులను అందజేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత, డీసీ శైలజ

రమేశ్‌గౌడ్ సేవలు చిరస్మరణీయం: ఇంద్రసేనారెడ్డి


ఇంద్రసేనారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేశ్‌గౌడ్ కుటుంబ సభ్యులు

చంపాపేట, సెప్టెంబర్ 6 : ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత ఆకుల రమేశ్‌గౌడ్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం అతని కుమారుడు లింగోజిగూడ డివిజన్ కాంటస్టెడ్ కార్పొరేటర్ ఆకుల అఖిల్‌గౌడ్ నివాసంలో తన తండ్రి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన విందులో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని రమేశ్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు రమేశ్‌గౌడ్ చిత్రపటానికి గవర్నర్ పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా రమేశ్‌గౌడ్ కుటుంబ సభ్యులు గవర్నర్‌ను సత్కరించారు.

ఆశవర్కర్లను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుంది

డాక్టరుకు వినతిపత్రం అందజేస్తున్న బాల్‌రాజ్, ఆశ వర్కర్లు

కందుకూరు, సెప్టెంబర్ 6 : రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సీఐటీయూ కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. మండల పరిధిలోని లేమూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టరు స్వరూపకు కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లను ఇబ్బందులకు గురిచేస్తుందని చెప్పారు. డబ్బులు ఇవ్వకుండా సర్వేలను చేయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 9వ తేదిన జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముట్టడిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు సుశీల, విజయలక్ష్మి, సంధ్య, లత, సూజత, కవిత పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

చంపాపేట వార్డు కార్యాలయంలో గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న శ్రీపాల్‌రెడ్డి

చంపాపేట, సెప్టెంబర్ 6 : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించొద్దు, మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజిద్దామని కాంగ్రెస్ పార్టీ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చంపాపేట వార్డు కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీపాల్‌రెడ్డి హాజరై భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డసీసీ అధికార ప్రతినిధి ఈపూరి బద్రీనాథ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి తోకటి కిరణ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు కారుకొండ శివ, సీనియర్ నాయకులు బండి సురేందర్, ఆరె క్రాంతి కుమార్, పాశం సుధాకర్, మేగావత్ గణేశ్‌నాయక్, రణధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు డీసీపీ కౌన్సెలింగ్

సైదాబాద్, సెప్టెంబర్ 6 : వినాయక నవ రాత్రి ఉత్సవాలు, మిలాన్ ఉన్ నబీ జంట పండుగలను పురస్కరించుకొని సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని పది పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లందరికీ శుక్రవారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంట పండుగల సందర్భంగా రౌడీ షీటర్లు ఎటువంటి ఆవాంచనీయ సంఘటనకు పాల్పడ్డా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. రౌడీ షీటర్లందరూ పత్రి రోజు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంతకాలు చేయాలని, అందరిపై నిఘా ఉంటుందని హెచ్చరించి పంపించారు. ఈ కార్యక్రమంలో సౌత్‌ఈస్ట్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ల ఏసీపీలు, పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు తదితరులు హాజరయ్యారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సౌత్, ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్

సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదుట మ్యాన్‌హోళ్ల నిర్మాణం

● నమస్తే తెలంగాణ కథనానికి స్పందించిన అధికారులు

● 'నమస్తే'కు ధన్యవాదాలు తెలిపిన స్థానికులు, ఉద్యోగులు

వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద తవ్విన చోట మ్యాన్‌హోళ్లు నిర్మించి, మట్టిని చదును చేసిన సిబ్బంది

వనస్థలిపురం, సెప్టెంబర్ 6 : జాతీయ రహదారి పక్కన మ్యాన్‌హోళ్ల నిర్మాణానికి జీహెచ్ఎంసీ అధికారులు శ్రీకారం చుట్టారు. బుధవారం 'అడ్డగోలుగా తవ్వారు.. అడ్డంగా వదిలేశారు' శీర్షికతో నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైన విషయం విదితమే. వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు నిర్మించేందుకు గుంతలు తవ్విన కాంట్రాక్టర్ ఆ మట్టిని ఆఫీస్ ముందు కుప్పలుగా పోసి, గుంతలు తవ్వి వదిలేశారు. 20రోజుల పాటు అక్కడి ప్రజలు, ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. సమస్యను నమస్తే తెలంగాణ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యపై కథనం ప్రచురించడంతో అధికారులు కాంట్రాక్టర్‌పై వత్తిడి తెచ్చి పనులు చేపట్టారు. దీంతో ఉద్యోగులు, ప్రజలు నమస్తే తెలంగాణకు ధన్యవాదాలు తెలిపారు.

కనీస వసతులు కల్పించాలని కలెక్టర్‌కు వినతి

కలెక్టర్ అనుదీప్ దురిశేట్టికి వినతిపత్రాన్ని అందజేస్తున్న సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి

సైదాబాద్, సెప్టెంబర్ 6 : సైదాబాద్ గాంధీనగర్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని కోరుతూ శనివారం సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశేటిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో వంద మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి అవసరమైన తరగతి గదులు లేక మూడు గదుల్లో చదువుకుంటున్నారని తెలిపారు. అదే విధంగా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా గది లేకపోవటంతో క్లాస్ రూమ్‌లోనే ఉంటున్నారని తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మలక్‌పేట బి-బ్లాక్‌లో ఖాళీగా ఉన్న మున్సిపల్ డీ క్వార్టర్స్‌ను కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వినోద్‌గౌడ్, భరద్వాజ్, నవీన్ పటాలే, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణారెడ్డి మరణం తీరని లోటు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి బాలకృష్ణారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

ఆర్కేపురం, సెప్టెంబర్ 6 : మంచి భవిష్యత్తు ఉన్న నాయకులు బాలకృష్ణారెడ్డి అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. అకాల మరణం చెందిన జిట్టా బాలకృష్ణారెడ్డి పార్థవదేహానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రాగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో జిట్టా కీలకంగా పనిచేశారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు.

ఆర్కేపురంలో..

మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఉపేందర్‌రెడ్డి

ఆర్కేపురం, సెప్టెంబర్ 6 : మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని వాసవి కాలనీ గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రంగు విగ్రహాలను వాడడం ద్వారా పర్యావరణం ఎంతో దెబ్బతిని ప్రతిదీ కాలుష్యం అవుతుందన్నారు. భావితరాల వారికి ఆర్యోగవంతమైన వాతావరణాన్ని అందించాలంటే మట్టి విగ్రహాలని పూజిదామని తెలిపారు. దాదాపు 1500 మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య శాఖ డైరెక్టర్ ఎం.ఎస్.సత్యనారాయణ, కార్యదర్శి అంజయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అరుణ్, శ్రీధర్, కోశాధికారి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు ఉన్నారు.

మట్టిగణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాల్పడదాం

హస్తినాపురంలో వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సుజాత తదితరులు

వనస్థలిపురం, సెప్టెంబర్ 6 : మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాల్పడదామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. శుక్రవారం వినాయకుడి మట్టి విగ్రహాలను ఆమె పంపిణీ చేశారు. గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో... ఇంటర్‌నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొని పంపిణీ చేశారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 6: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలో సహారా మహిళా యోగ సమితి అధ్యక్షురాలు వల్లూరిపల్లి విజయశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కాలనీ అధ్యక్షుడు జానీ, ఉపాధ్యక్షుడు మేకల ప్రభాకర్‌రెడ్డి, కాలనీవాసులు పార్థసారథి, శైలజ, మధుబాల, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

సహారాస్టేట్స్‌కాలనీలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కొప్పుల విఠల్‌రెడ్డి

అదేవిధంగా సహారాస్టేట్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి హాజరై ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాలుష్యమయంగా మారుతున్న మహానగరాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ మట్టి వినాయకులను నెలకొల్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు, కన్నా మహేశ్, నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకవిగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

కందుకూరును మున్సిపాలిటీగా చేయాలి


కేఎల్ఆర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కందుకూరు, సెప్టెంబర్ 6 : కందుకూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. కందుకూరు మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిశారు. ఈ ప్రాంత రూపురేఖలు మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. దీంతో మున్సిపాలిటీ చేయడనికి అవసరం ఉందని చెప్పారు. మండలంతోని 16 గ్రామ పంచాయతీలను విలీనం చేసి మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని వారికి చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణ చేసిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసువెళ్లి మున్సిపాల్టిగా చేయడానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. లక్ష్మారెడ్డిని కలిసిన వారిలో రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి. అందుగుల సత్యనారాయణ, మధన్‌పాల్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మధురానగర్ నూతన కార్యవర్గం

మన్సూరాబాద్, సెప్టెంబర్ 6 : మన్సూరాబాద్ డివిజన్ పరిధి మధురానగర్ కాలనీ సంక్షేమ భవనంలో శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మధురానగర్ కాలనీ అధ్యక్షుడిగా ఆర్‌కే. భూపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కె. సత్తయ్య, కోశాధికారిగా బీవీ. రఘుపతి, ప్రధాన సలహాదారులుగా కె. వెంకటేశ్వర్లు, ఎన్. రామలింగం, జి. చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్. కుమారస్వామి, కె. కిష్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా ఎస్. భూపాల్‌రెడ్డి, కె. మల్లేశం, జి. మహేందర్‌రెడ్డి, కె. రమణ, ఉపాధ్యక్షులుగా ఎం. బాలగంగాధర్‌రెడ్డి, ఎస్. సంతోష్, ఎన్. లింగయ్య, జి. పి. పూర్ణచందర్, ఎల్. యాదగిరి నియమితులయ్యారు.

పారిశుధ్యం అధ్వానం

హుడా కాంప్లెక్స్ పార్కువద్ద పేరుకుపోయిన చెత్త

ఆర్కేపురం, సెప్టెంబర్ 6 : ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్లలో పారిశుధ్యం లోపం కారణంగా ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. పారిశుధ్య సిబ్బంది వ్యర్థాలను తొలగించకపోవడంతో కాలనీల్లో ఎక్కడపతే అక్కడ చెత్త పేరుకుపోయింది. ఆర్కేపురం డివిజన్‌లోని ఎన్టీఆర్‌నగర్, బంజార బస్తీ, న్యూ హరిపురి కాలనీ, సిరినగర్, సరూర్‌నగర్ డివిజన్‌లోని హుడా కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్యం కారణంగా విష జ్వరాల బారిన పడుతున్నారు. గ్రీన్‌హిల్స్ కాలనీలో చెట్ల కొమ్మలను నరికివేసి వాటిని తొలగించకపోవడంతో దోమలకు అవాసంగా మారింది. సిరినగర్, భగత్‌సింగ్‌నగర్ కాలనీల్లో డ్రైనేజీ పొంగి పొర్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.